విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 1
గురువారం 27, జూన్, 2024



సారూ...ఈ గుంతలు కనిపించడం లేదా...!

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో లింగంపేట గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు అంటున్నారు. అనేక సంవత్సరాలుగా ఈ రహదారిలో ఈ గుంతలకు ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో అవి మరింత పెద్దగా తయారై కనీసం ద్విచక్ర వాహనాలు కూడా రాలేని పరిస్థితిలో ఆర్ అండ్ బి రహదారి దర్శనమిస్తుంది. రాత్రి సమయంలో అయితే అనేకమంది ఆ ప్రాంతంలోని గుంతల్లో నీరు చేరి కనిపించకపోవడంతో అనేక ప్రమాదాలు కూడా సంభవించిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు కనీసం మరమ్మతులు అయినా చేపట్టి వాహనదారులు తమ గమ్యస్థానాలకు చేరే విధంగా రహదారిని బాగు చేయాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ: ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ అన్నారు. తానాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగ్, బూట్లు, యూనిఫామ్ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులంతా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బ్యాగులను పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వర్రి మంగలక్ష్మి వసంతరావు, వార్డు మెంబర్ ఎల్.ఐ.సి అప్పారావు, పాఠశాల హెచ్.ఎం ఎన్.కె.దేవి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుందరపు స్పందనపై సర్పంచ్‌ల హర్షం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌ను అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో చెత్తను రోడ్డుపై వేయకుండా 400 డస్ట్ బిన్ లను షాపు యజమానులకు సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అధికారులు, నాయకులు, వ్యాపారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పుపై సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి ఆపరేషన్లకు గానూ 38 మందిని విశాఖలోని శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన వారందరికీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ, బిస్కట్లు, మజ్జిగ అన్నం పేకట్లు ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లైన్ పసుమర్తి సాంబశివరావు, సర్వీస్ చైర్ పర్సన్ లైన్ ముక్కా రమేష్, ప్రాజెక్ట్ చైర్ పర్సన్ వేపాడ సత్యనారాయణ, లైన్ డా. శకుంతలరావు, పట్టణ ప్రముఖ వ్యాపారి గనిరెడ్డి, ఎస్.ఎస్.ఎస్. షాపింగ్ మాల్ శ్రీను, వర్దుల రమణ మూర్తి (వాణి ప్రెస్ బాబు), లైన్ పూసర్ల రామారావు తదితరులు హాజరయ్యారు.

వృథాగా పోతున్న తాగునీరు

- పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం మేజర్ పంచాయతీ శివారు అన్నవరం వెంకయ్య గారి పేట ఉన్న పంచాయతీ కొళాయిలు నుండి త్రాగే నీరు వృథాగా పోతోంది. దీనిపై పంచాయతీకి ఫిర్యాదు చేసినను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపంతో త్రాగునీటి కుళాయిలకు ట్యాప్లు బిగించనందున మహిళలు నీరు పట్టుకున్న తర్వాత త్రాగునీరు వృథాగా బయటకు పోతుంది. భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయంటూ పర్యావరణ వేత్తలు, అధికారులు, అనధికారులు పలుమార్లు హెచ్చరిస్తున్నా మేజర్ పంచాయతీలో త్రాగునీరు ఎక్కడ పడితే అక్కడ వృథాగా బయటకు పోతోంది. ఎక్కడకి అక్కడ ఇంకుడు గుంతలు తవ్వి నీరును పొదుపు చేస్తే, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని స్థానికులు, సీనియర్లు, ప్రజా, మహిళా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

త్రాగు నీటి కొళాయిలకు టాప్‌లు బిగించి, ప్రజలకు నీటి అవసరాలు, నీటి వృథా, పొదుపుపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీస జాగ్రత్తలు తీసుకొని, త్రాగునీరు వృథాను అరికట్టడంలో ప్రభుత్వ, పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి వృథాను అరికట్టవలసిందిగా కోరుతున్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో పాత మల్లంపేట పంచాయతీ పరిధిలో గల బుద్దడపాడు, కంఠవరం, గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్యామ్ కుమార్, డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపునకు ఆయా గ్రామాల నుండి ప్రజలు విశేషంగా తరలివచ్చారు. రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున వాతావరణంలో మార్పులు వలన దోమ కాటుకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తప్పనిసరిగా దోమతెరలను ఉపయోగించాలన్నారు. ప్రతి ఒక్కరు వేడినీటిని తాగాలని, అదేవిధంగా ఇంటి పరిసరాలలో గుంతల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇటువంటి అనారోగ్యానికి గురైన రోగులు ఏ సమయంలోనైనా ఆసుపత్రులకు వచ్చి వైద్యం చేయించుకోవాలని తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: యువత, పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన దేశ భవిష్యత్తు ఎంతో ఆరోగ్యకరమైనదిగా రూపొందించవచ్చని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం అనకాపల్లి రింగు రోడ్డు నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీక్రిష్ణతో కలసి ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టరు ప్రారంభించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిల్లలు యువత మాదక ద్రవ్యాల వినియోగం పట్ల ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులతో సదస్సులు, సమావేశాలు నిర్వహించి యువత, పిల్లలు మాదక ద్రవ్యాలు విడనాడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృత నిశ్చయంతో ఉన్నామని, అందుకు అనుగుణంగా కాలేజీలు, పాఠశాలల్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ర్యాలీలు, అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు ప్రతిజ్ఞ చేశారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీక్రిష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడంతో పాటు ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు వారిని తీసుకు వచ్చిన పాఠశాల యాజమాన్యాలకు అభినందనలు తెలిపారు. మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా జిల్లా కలెక్టరు వారి ఆధ్వర్యంలో 63 విలేజ్ స్థాయి కమిటీలు, 16 మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా ప్రజల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.విజయభాస్కర్, జిల్లా ఫారెస్ట్ అధికారి జి.లక్ష్మణ్, ఆర్.డి.ఒ. వి.రమామణీ పాల్గొన్నారు.

కె.కోటపాడు: అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఇక్కడి అయ్యన్న విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విన్, స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఎస్సై డి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోవద్దని అన్నారు. మాదకద్రవ్యాలను వినియోగించడం వల్ల విద్యా ర్థులతో పాటు వారి కుటుంబాల జీవితం సర్వనాశనం అవుతుం దన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను ఉదాహరణలతో సహా విద్యార్థులకు ఎస్.ఐ.లక్ష్మీనారాయణ వివరించారు. అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం మాట్లాడుతూ ఎస్.ఐ. లక్ష్మీనారాయణ సూచించినట్లు విద్యార్థులు మాదకద్రవ్యాల మహమ్మారికి బలికాకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. తమ విద్యా సంస్థల వేదికగా విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, దిశ, వ్యక్తిత్వ వికాసం వంటి అనేక అవగాహన కార్యక్రమాలు యువజన సర్వీసులు, సెట్విన్ ద్వారా నిర్వహించామని డాక్టర్ ఖాశీం తెలిపారు. అంతర్జాతీయ

మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అయ్యన్న విద్యా సంస్థలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన అయ్యన్న జూనియర్ కాలేజీ విద్యార్థినిలు జి.సాయి అశ్వితకు, ఐ.గీతికకు, డిగ్రీ కాలేజీ విద్యార్థినిలు ఎస్.శిరీష, ఎస్.మౌనికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, ప్రశంస పత్రాలను ఎస్.ఐ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఖాశీం చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ మేనేజర్ ఎస్.వెంకటేష్, సూపరింటెండెంట్ ఎం.ఎన్.వి. సన్యాసిరావు, ఎన్.ఎస్.ఎస్. పీఓలు గాడి అప్పారావు, సీమునిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఐ ఎ.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మాదక

ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, రామాలయం వద్ద మానహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చినదొడ్డిగల్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఈబి సీఐ ఎస్.ధర్మారావు, సీఐ పి.అప్పలరాజు

కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా పాయకరావుపేటలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నుంచి, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు గురించి సీఐలు వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి ఎస్సై పి.జాన్ ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.దేవన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి.సుభాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: డ్రగ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సీఐ జి. అప్పన్న సూచించారు బుధవారం మండలంలో అడ్డరోడ్డులో కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రగ్స్ వినియోగం వల్ల అనేక మంది జీవితాలు దెబ్బతిన్నాయని డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ.విభూషణరావు, శ్రీ ప్రజ్ఞ జూనియర్ కాలేజ్ కరెస్పాండెంట్ రాము తదితరులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. సర్వశుద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు.

తమకు న్యాయం కావాలి

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు బాధితుల కోసం నిర్వహించిన గ్రామసభ విజయవంతమైందని అడవివరం మాజీ సర్పంచ్ పాశర్ల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్టి.ఎస్ రోడ్డు బాధితులు తమ గోడును వెలిబుచ్చారు. ఇచ్చిన టిడిఆర్లు స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ను మరల పరిశీలించి సర్వే చేసి అందరికీ సమానంగా 35వేల విలువచేసే టిడిఆర్లు 4, ప్రజెంట్ బుక్ వాల్యూలో గల రేట్లతో స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ను ఇవ్వాలని, జగన్ జీవో ప్రకారం పంచ గ్రామాల భూ సమస్య వలన టిడిఆర్‌లు చెల్లనిచో విఎంఆర్‌డిఏ ద్వారా లే అవుట్ వేసి స్థలానికి స్థలం పెదగదలి మాదిరిగా ఇప్పించాలని, సింహాద్రి అప్పన్న రథం సంవత్సరానికి నాలుగు సార్లు తిరవీధు చేసి బి.ఆర్.టి.ఎస్ రోడ్డు ఎక్కేటప్పుడు సక్రమంగా లేని రోడ్ అలైన్మెంట్‌ను మార్చాలని తదితర తీర్మానాలు చేశారు. జూలై 9వ తేదీన మరొకసారి గ్రామ సభ నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకొని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, స్థానిక ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ దగ్గరకు వెళ్లి న్యాయం చేయాలని కోరేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ని భాస్కరరావు, దాసరి సన్యాసయ్య శెట్టి, లోగిస వరాహ నరసింహం, భోగాపు పైడిరాజు, మజ్జిబున్నీ, ఇజ్జురోతు వరలక్ష్మి, తమదాల సత్యవతి, శ్రీకాకుళపు వెంకటలక్ష్మి, బుచ్చిబాబు, రమేష్, దాసరి సత్యారావు, దాసరి అప్పారావు, సిరిపురం మహేష్, తిమ్మడానా సూరిబాబు, లండ రాంబాబు, అంగటి రాజు, కోరాడ రాము పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను లాభాల్లోకి తెచ్చేందుకు కేంద్రం సానుకూలం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలో పెట్టేందుకు కేంద్ర మంత్రితో చర్చలు జరిపినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. బిజెపి బృందం ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యలు వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి కుమార స్వామి సానుకూలంగా స్పందించారు. ఢిల్లీలో ఎపి బిజెపి ఈమేరకు ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమార స్వామితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో బిజెపి ప్రతినిధి బృందం సమావేశమైంది. గతంలో ఇచ్చిన వినతుల ఆధారంగా కుమార స్వామి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమార స్వామి బిజెపి నేతలకు వివరించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో నుండి వచ్చిన ఒక భారీ పరిశ్రమ



ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవిస్తూ నిర్ణయం ఉండాలన్న విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావించారు. స్టీల్‌ప్లాంట్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తు లాభాల బాటలోకి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావనకు తెచ్చి కేంద్రమంత్రితో చర్చలు జరిపారు. స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు అవసరమైన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి బిజెపి ఎంపి సిఎం రమేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాధరాజులు పాల్గొన్నారు.

దేశపాత్రునిపాలెం వీఆర్వో మృతి

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ప్రకాష్‌రావు అనారోగ్యంతో మృతి చెందారు. గత వారం రోజులుగా విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. వడ్లపూడి ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రకాష్ రావు తొలుత పరవాడ వీఆర్వోగా కొన్నేళ్ల పాటు పనిచేశారు. ఆ తర్వాత దేశపాత్రునిపాలెం గ్రామానికి బదిలీ అయి అక్కడే వీఆర్వో పని చేస్తున్నారు. ప్రకాష్ రావుకి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా ప్రకాశ్‌రావు మృతి పట్ల తహశీల్దారు కార్యాలయం అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యలమంచిలి అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. బుధవారం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధిక మెజార్టీ ఇచ్చి నన్ను ఎన్నుకున్న ప్రతి ఒక్క ఓటర్‌కి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాల్లో రేపటి తరానికి మనం ఆదర్శంగా ఉండాలన్నారు. అనేక దశాబ్దాలుగా యలమంచిలి కీలకమైన ప్రాంతం యలమంచిలి పట్నం మన నియోజక వర్గంలో మన ప్రాంతంలో ఉన్న మండలాలతో పోటీ పడలేని స్థితికి వచ్చిందని, పోటీ పడే విధంగా దృష్టి సారించాలన్నారు. అలాగే యలమంచిలిలో డిహైడ్రేషన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి, వైస్ చైర్మన్‌లు ఆరేపు గుప్త, నాగేశ్వరరావు,



కౌన్సిలర్, వివిధ శాఖల అధికారులు, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు బద్ధపు శ్రీను, లవుడు లవ రాజు, కొట్టారు నరేష్, గొర్రెల శేఖర్, వల్ల సత్యనారాయణ, రామకృష్ణ, సతీష్, మాజీ ఎంపీటీసీ లంక రాజు, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు నానాజీ, ఆడారి రవణ బాబు, కొటారు సాంబ, గొర్రెల బాబురావు, ఆడారి ఆదిమూర్తి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, దేవ నాగబాబు, బిజెపి నాయకులు పప్పు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి:
గురువారం 27, జూన్, 2024

నీట్ - 2024 నిర్వహణలో జరిగిన స్కాంలపై
సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - చోడవరం: నీట్ - 2024 ప్రవేశ పరీక్ష నిర్వహణలో జరిగిన స్కాం లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పి.డి.ఎస్.ఓ), నవ యువ సమాఖ్య (ఎన్.వై.ఎస్) ఆధ్వర్యంలో చోడవరం కాంప్లెక్స్ వద్ద బుదవారం భారీ ఎత్తున నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.ఓ. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ మాట్లాడుతూ "దేశంలోని కోట్ల మంది ప్రజల ప్రాణాలు, లక్షల మంది విద్యార్థుల జీవితాలు ఆధారపడిన వైద్య విద్య ప్రవేశ పరీక్ష నీట్, పరీక్షకు ఒకరోజు ముందే ప్రశ్నా పత్రం సోషల్ మీడియాలో ఎలా లీక్ అయిందని ప్రశ్నించారు. నీట్ పరీక్ష ప్రకటించిన తేదీ (జూన్ 14) కంటే పది రోజులు ముందు (దేశ ఎన్నికల ఫలితాల రోజు) జూన్ 4వ తేదీన నీట్ ఫలితాలను ఎందుకు విడుదల చేశారన్నారు. దేశంలో 67 మంది విద్యార్థులకు 720/720 మార్కులు ఎలా వచ్చాయిని, వారిలోనూ ఆరుగురు ఒకే సెంటర్ విద్యార్థులు కావడం యాదృచ్ఛికమా అన్నారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమాధానం ఇవ్వాలని, బీహార్, గుజరాత్ లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాను అని చెప్తున్న మోడీ, నీట్‌లో జరుగుతున్న పేపర్ లీకేజీలను మాత్రం ఎందుకు ఆపలేకపోతున్నారన్నారు. పరీక్షా, పే చర్చా అంటూ పరీక్షలు ఎలా రాయాలో చెప్పే మోదీ గారు నీట్ స్కామ్, ఎక్జామ్ లీకేజీలపై ఎందుకు మాట్లాడట్లేదు? అన్నారు. నీట్ ఎక్జామ్ నిర్వహణ, అవకతవకలపై మోదీ మన్ కీ బాత్ ఏమిటి? పేపర్ లీకేజీ స్కాంలలో ఇంకెంత మంది విద్యార్థులు బలైపోవాలని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన స్కాం లను వ్యతిరేకిస్తూ నిరసనలు

చేపడుతుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్రీకరణను, కార్పొరేటీకరణను ప్రోత్సహిస్తున్న నీట్, సి.యు.ఇ.టి తరహా పరీక్షలను రద్దు చేయాలని, వైద్య విద్య ప్రవేశ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ పి.మౌనిక, బి.రాజేష్, ఎన్.వై.ఎస్ తరపున కె.రామకృష్ణ, టి.అర్జున్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనంద్ సూర్యకి
ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - యలమంచిలి: బ్రాహ్మణాభ్యుదయానికి నడుం బిగించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవ టానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బ్రాహ్మణులం దరినీ సమైక్యపరచి ఒక త్రాటిపైకి తీసుకురావటంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య చేసిన అవిశ్రాంత కృషి పట్ల రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో ప్రశంసించారు. విజయవాడలో లబ్బీపేట వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇస్తానని చంద్రబాబు గతంలోనే వాగ్దానం చేసి ఉన్నందున పార్టీ ఘన విజయానికి కృషిచేసిన వేమూరి ఆనంద్ సూర్యకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వవల్సింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అభ్యర్థించాలని ఏకగ్రీ వంగా తీర్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వేమూరి ఆనంద్ సూర్య మాట్లాడుతూ పేరుకు అగ్రకులమే అయినప్పటికీ విద్యాఉద్యోగ ఉపాధి ఆర్థిక స్వావలంబన విషయంలో బ్రాహ్మణ కుటుంబాలు అత్యంత వెనుకబడి ఉన్నాయనీ.. బ్రాహ్మణులకు మేలు చేసే అంశంలో ఎన్నడూ వెనుకడుగు వేయని టీడీపీ అధినేత చంద్రబాబు బ్రాహ్మణుల ఉన్నతికి అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నారనీ.. ఈ మేరకు ఆయన హామీ ఇవ్వటమే కాకుండా మేనిఫెస్టోలో సైతం పెట్టారని వివరించారు. ఈ సమావేశ అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య నేతృత్వంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మ ణ్యేశ్వర రావు బుద్ధయ్య బిఎస్ విద్యాసాగర్, అనురాధ, విజయలక్ష్మి, కల్పన తదితర సభ్యులు తెలుగు దేశం జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటి మంత్రి లోకేష్‌ను కలసి వినతిపత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయంలో బ్రాహ్మణులందరూ ఆనంద్ సూర్య నాయకత్వంలో కష్టపడి పని చేసామని, బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి బ్రాహ్మణునికి ప్రభుత్వంలో గుర్తింపు ఉండేలా మంచి స్థానం ఇవ్వమని కోరారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి లోకేష్ బ్రాహ్మణ ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ.. పార్టీకోసం కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని వారికి మంచి చేయడానికి పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు హనుమంతరావు, కృష్ణకుమారి, కే.ప్రభాకర్, హెరీతా రవి, ఎ రఘు, పి రమేష్, బి వి ఎస్ శర్మ, రాచకొండ శ్రీనివాస శర్మ, సిహెచ్ సంతోష్ కుమార్, బమ్మిడిపల్లి బాబు, జంధ్యాల బుచ్చిబాబు, వాయునందన శర్మ, గార్లపాటి విజయ్ కుమార్, వారణాసి సారధి, ప్రకాష్ నందిరాజు, టి సూర్యనారాయణ, కాశీనాథుని సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జూలై 1 నుంచి
జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు
జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలోని అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు జులై 1 నుండి అనకాపల్లిలో ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి బుధవారం తెలిపారు. జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో అక్రిడిటేషన్ కలిగినవారు జిల్లాలోని ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, అనకాపల్లిలో జూలై 1 ఉదయం 10-00 నుంచి 12-00 గంటల మధ్యలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. రిపోర్టులు మరుసటి రోజు ఉదయం పొందవచ్చు అన్నారు. రోజుకు 50 మంది చొప్పున నిర్వహిస్తారన్నారు. జులై 1వ తేదీ సోమవారం అక్రిడేషన్ నెంబర్ 1 నుంచి 50 వరకు గల జర్నలిస్టులు, జులై 2వ తేదీ మంగళవారం అక్రిడేషన్ నెంబర్ 51 నుంచి 100 వరకు పొందిన వారు, జులై 3వ తేదీ బుధవారం అక్రిడేషన్ నెంబర్ 101 నుంచి 150 వరకు పొందిన వారు, జులై 4వ తేదీ గురువారం అక్రిడేషన్ నెంబర్ 151 నుంచి 200 వరకు పొందిన వారు, జులై 5వ తేదీ శుక్రవారం అక్రిడేషన్ నెంబర్ 201 నుంచి 250 వరకు పొందిన వారు, జులై 6వ తేదీ శనివారం అక్రిడేషన్ నెంబర్ 251 నుంచి 300 వరకు పొందిన వారు, అదేవిధంగా జులై 8వ తేదీ సోమవారం అక్రిడేషన్ నెంబర్ 301 నుంచి 339 వరకు గల జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పై తేదీలలో ఈ అవకాశాన్ని వినియోగించుకోలేని జర్నలిస్టులు జులై 9వ తేదీ మంగళవారం ఉదయం 10-00 నుంచి 12-00 గంటల మధ్యలో ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షల నిమిత్తం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు ముందుగా వారితో పాటు వారి జీవిత భాగస్వామి ప్రాథమిక వివరాలను (అక్రిడిటేషన్, ఆధార్ వివరాలను) ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు బి.చంద్రరావు, సెల్ నెంబర్: 7093334466, లేదా జి.రాజేష్, సెల్ నెంబర్: 7093334454 వారికి తెలియజేయడం తో పాటు జిరాక్స్ కాపీలను తీసుకువెళ్లాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు. కంప్లీట్ బ్లడ్ కౌంట్, రాండమ్ బ్లడ్ షుగర్, థైరాయిడ్ ప్రొఫైల్, సీరమ్ కౌంట్, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, లివర్ ఫంక్షన్ టెస్ట్, 40 సంవత్సరములు పైబడిన జర్నలిస్టులకు ఈసీజీ, అవకాశమును బట్టి అల్ట్రాసౌండ్ టెస్ట్‌లను ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు.

అనకాపల్లి జిల్లాలో
టీడీపీ నేతల బరి తెగింపు

- లక్ష్మీపురం పాలు సంఘం డైరెక్టర్ ఎన్నిక ఏకపక్షం
- సభ్యుల పేర్లు తొలగింపు, నోటిఫికేషన్ లేకుండానే ఎన్నిక

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లాలో టీడీపీ నాయకుల ఆగడాలు మొదలయ్యాయని చోడవరం మండలం లక్ష్మీపురం వైస్ సర్పంచ్ ఎస్.ఆది గణపతి నాయుడు ఆరోపిస్తున్నారు. దీనిపై గణపతి నాయుడు మాట్లాడుతూ లక్ష్మీపురం విశాఖ డెయిరీ పాల సంఘం డైరెక్టర్ పదవీ కాలం పూర్తయినందున బుధవారం సమావేశానికి రావలసిందిగా చాటింపు వేశారన్నారు. తీరా పాలకేంద్రం వద్దకు వెళ్లేసరికి, సమావేశాన్ని ఎలక్షన్‌గా మార్పు చేసిన టీడీపీ నాయకులు దౌర్జన్యంగా వారికి నచ్చిన పేర్లును రాసుకోవడం జరిగిందన్నారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ పవన్, డెయిరీ అసిస్టెంట్ మేనేజర్ రాములకు ఈ విషయమై తెలియపరిచి, ఎన్నిక వాయిదా వేయమని కోరినా, ఎటువంటి ప్రయోజనం లేకపోయిందన్నారు. అలానే ఎన్నికల లిస్టు నుండి కొందరు సభ్యులతోపాటు తన ఓటును తొలగించారని తెలిపారు. ఓటర్లకు ఎటువంటి పూర్తి సమాచారం లేకపోవడం వలన చాలా మంది రైతులు తిరుగు ముఖం పట్టి

వెళ్లిపోయారన్నారు. పోలీస్‌లు వచ్చి పాడి రైతులు మధ్య తగాదాలు ఆపగలిగారు తప్ప, ఆరోపణలు ఎదుర్కొంటున్న డైరెక్టర్ ఎన్నికను ఆపలేకపోయారని తెలియజేసారు. ఎటువంటి నోటిఫికేషన్ లేదా నోటీస్ బోర్డులో ఓటర్ లిస్ట్ పెట్టకుండా ఎలక్షన్ జరపడం, కొందరు టి.డి.పి. నాయకులు పాడి రైతులపై దౌర్జన్యంకు దిగడం, వైసీపీ నేతలపై గొడవలు పడడం జరిగిందన్నారు. లక్ష్మీపురం గ్రామంలోను, పాల కేంద్రం వద్ద టి.డి.పి. నేతల నుండి ప్రమాదముందని, చోడవరం పోలీస్ ఉన్నతాధికారులు ప్రజా శాంతి భద్రతలు రక్షించాల్సిందిగా కోరుతున్నారు.

సిఎల్సి చర్చ్ మహంతి అభినవ భగీరథుడు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని సిఎల్‌సి చర్చ్ మినిస్ట్రీస్ సుధీర్ కుమార్ కాంతి మహంతి నిధులతో బుచ్చయ్యపేట మండలంలో మూడు గ్రామాలలో తాగునీటి చేతు బోర్లను ఏర్పాటు చేశారు. ఈ మూడు బోర్లు విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ, ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, బ్లెస్సింగ్ చర్చ్ పాస్టర్ రాజేష్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్లను బుధవారం సిఎల్‌సి చర్చ్ మహంతి కుమారుడు హల్పాట్ మహంతి చేతుల మీదగా ప్రారంభించారు. ముందుగా బుచ్చయ్యపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ సుంకర లక్ష్మి, మాజీ సర్పంచ్ డొంకిన అప్పలనాయుడు, పూడి రామారావు, పి.భీమవరం ఎంపీటీసీ మరియు మండల ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు మరియు బుచ్చయ్యపేట గ్రామ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట బోరు ను ఓపెనింగ్ జరిగింది. అనంతరం కొండ పాలెం గ్రామం లో అక్కడ ఉన్న స్థానిక సర్పంచ్ ముచ్చకర్ల వెంకట స్వామి నాయుడు మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో కొండ పాలెం బోరు ను ప్రారంభించారు. తదనంతరం కోమలపూడి లో స్థానిక సర్పంచ్ గేదల వెంకయ్యమ్మ మరియు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ యూత్ ఆధ్వర్యంలో కోమలపూడి బోరు ను ప్రారంభించడం జరిగింది. హల్పాట్ మహంతి తో పాటు పి భీమవరం ఎంపీటీసీ మరియు మండల ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు ఈ మూడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం దేవర అప్పారావు మాట్లాడుతూ కలియుగంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి బుచ్చయ్యపేట మండలంలో కంకణం కట్టుకొని ప్రతి గ్రామానికి త్రాగునీటి బోరులను సమకూరుస్తున్న సిఎల్సి చర్చ్ మహంతిని అభినవ భగీరథుడిగా పేర్కొన్నారు బుచ్చయ్యపేట మండలానికి ఎంత పెద్ద ఎత్తున తాగునీటి బోర్లు ఏర్పాటు చేసిన సి ఎల్ సి చర్చ్ మినిస్ట్రీస్ సుధీర్ కుమార్ కాంతి మహంతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.